ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.04.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారు.
2. వచ్చే పదేళ్లలో భారతదేశం ఆర్థిక స్వయం సమృద్ధం సాధిస్తేనే భౌగోళిక ప్రభావాల నుంచి తట్టుకొని నిలబడగలదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. అరుణాచల్ ప్రదేశ్‌లోని 30 ప్రదేశాలకు చైనా చట్టవిరుద్ధంగా ప్రామాణిక, భౌగోళిక పేర్లను పెట్టడాన్ని కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు తీవ్రంగా ఖండించారు.
4. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బిజెపి పార్టీపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేసిన 'మ్యాచ్ ఫిక్సింగ్' అనే ఆరోపణలపై ఆ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధి బృందం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది.
5. సిరియాలో జరిగిన వరుస వైమానిక దాడుల్లో నిన్న ఇరాన్ రాయబార కార్యాలయం కాన్సులర్ భవనం నేలమట్టం అయింది.

-------

## PM- UTTARAKHAND ELECTION CAMPAIGN (for morning)

ఉత్తరాఖండ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మొదటి ఎన్నికల ర్యాలీలో ప్రసంగించనున్నారు. నైనిటాల్ ఉధమ్ సింగ్ నగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని

రుద్రపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రకాశ్ జోషిపై బీజేపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి అజయ్ భట్ పోటీ చేస్తున్నారు. తమ అభ్యర్థికి మద్ధతుగా నరేంద్రమోదీ ఈ బహిరంగ సభలో పాల్గొంటున్నారు.

రాష్ట్రంలోని మొత్తం ఐదు లోక్‌సభ స్థానాలకు తొలి దశలో ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఐదు లోక్‌సభ స్థానాలకు పోటీ చేస్తున్న 55 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని రాష్ట్రంలోని మొత్తం 83 లక్షల 37 వేల 914 మంది ఓటర్లు నిర్ణయించనున్నారు.

- ఎన్ ఎస్ డి

## PM-RAJASTHAN (for morning)

రాజస్థాన్‌లోని జైపూర్ రూరల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని కోట్‌పుట్లీలో ఈరోజు జరిగే ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. ఈ మధ్యాహ్నం 1.30 గంటలకు మోలహేరా గ్రామంలోని సభా వేదిక వద్దకు మోదీ చేరుకుంటారు. జైపూర్ రూరల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసే పార్టీ అభ్యర్థి రావ్ రాజేంద్ర సింగ్‌కు మద్దతుగా కోట్‌పుట్లీలో జరిగే ఈ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. లోక్‌సభ ఎన్నికల ప్రకటన తర్వాత రాజస్థాన్‌లో ప్రధానమంత్రి ఎన్నికల ర్యాలీలో పాల్గొనడం ఇదే తొలిసారి. రాజస్థాన్, లోక్ సభ ఎన్నికలు ఏప్రిల్ 19, 26 తేదీల్లో రెండు దశల్లో జరగనున్నాయి.

- ఎన్ ఎస్ డి

### PM MUMBAI:

వచ్చే పదేళ్లలో భారతదేశం ఆర్థిక స్వయం సమృద్ధం సాధిస్తేనే భౌగోళిక ప్రభావాల నుంచి తట్టుకొని నిలబడగలదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న ముంబైలో రిజర్వ్ బ్యాంకు 90వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విషయం చెప్పారు. భారతీయ బ్యాంకింగ్ రంగ పరివర్తన ఒక అధ్యయనపరమైన అంశమని అన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం, ఆర్బిఐ తీసుకున్న చర్యల వల్ల బ్యాంకింగ్ రంగం లాభాదాయకంగా మారి పరపతి వృద్ధిని సాధిస్తోందని అన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నిరర్ధక ఆస్థులు 2018లో 11.25

శాతం ఉండగా, ఇవి గత ఏడాదిలో 3 శాతానికి పడిపోయాయని వివరించారు. ఈ లక్ష్య సాధనలో రిజర్వు బ్యాంకు ప్రముఖ పాత్ర వహించిందని ప్రధానమంత్రి చెప్పారు.

- NSD

## RIJIJU-CHINA

అరుణాచల్ ప్రదేశ్‌లోని 30 ప్రదేశాలకు చైనా చట్టవిరుద్ధంగా ప్రామాణిక , భౌగోళిక పేర్లను పెట్టడాన్ని కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు తీవ్రంగా ఖండించారు. సామాజిక మాధ్యమంలో రిజిజు మాట్లాడుతూ, చైనా అన్ని నిరాధారమైన వాదనలు చేస్తోందని , అయితే ఇది క్షేత్ర చరిత్రను, 'చారిత్రక వాస్తవాలను' మార్చబోదని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని భాగమని, అరుణాచల్ ప్రదేశ్ ప్రజలు అన్ని విధాలుగా అత్యంత దేశభక్తి గల భారతీయులని కిరణ్ రిజిజు చెప్పారు.

- -ఎన్ ఎస్ డి

**SC-GYANVAPI:**

జ్ఞానవాపి మసీదు దక్షిణాది సెల్లార్ లో పూజలు చేసుకోవచ్చని జనవరి 31న వారణాసి కోర్టు ఇచ్చిన అనుమతిని రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే ఇరు వర్గాల ప్రజల ప్రార్ధనలు, పూజలు చేసోకోవడానికి జ్ఞానవాపి ప్రాంగణంలో అనుమతిస్తూ యధా పూర్వ స్థితి కొనసాగించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జెబీ పార్ధీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం నిన్న ఆదేశించింది. యధాపూర్వ స్థితికి భంగం కలిగించరాదని ఆదేశించింది. హిందువులు దక్షిణం నుంచి సెల్లార్ లోకి ప్రవేశించి పూజలు చేసుకోవాలని, ముస్లీంలు ఉత్తరం నుంచి సెల్లార్ లోకి ప్రవేశించి ప్రార్ధనలు చేసుకోవాలని ఆదేశించింది. ఈ కేసు విషయంలో తుది తీర్పు వచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

NSD

**PM-COAL**

శక్తివంతమైన బొగ్గు రంగానికి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు, నిబద్ధతను ప్రతిబింబిస్తూ బొగ్గు , లిగ్నైట్ ఉత్పత్తిలో బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ను దాటడం చారిత్రాత్మక మైలురాయిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా బొగ్గు , లిగ్నైట్ ఉత్పత్తి ఒక బిలియన్ టన్నులు దాటిందని బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ ఆకాంక్షలను ప్రతిబింబించేలా బొగ్గు గనుల రంగం రూపాంతరం చెందుతోందని జోషి అన్నారు.

- ఎస్ ఎస్ డి

**BJP- ECI RAHUL GANDHI**

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బిజెపి పార్టీపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేసిన మ్యాచ్ ఫిక్సింగ్ అనే ఆరోపణలపై ఆ పార్టీ సీనియర్ నాయకుడు , కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధి బృందం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. న్యూఢిల్లీలో ఎన్నికల సంఘాన్ని కలుసుకున్న తర్వాత పూరీ మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ చవకబారు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను కోరినట్లు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రతిపక్ష నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మరో నేత అరుణ్‌సింగ్ ఆరోపించారు.

- – ఎస్ ఎస్ డి

**AFGHAN- MINE BLAST**

ఆఫ్ఘనిస్తాన్‌లో, రష్యా దండయాత్ర సమయంలో మిగిలిపోయిన పేలని గని నిన్న పేలడంతో కనీసం తొమ్మిది మంది పిల్లలు మరణించారు. ఘజనీ ప్రావిన్స్‌లోని గెరు జిల్లాలో పేలని బాంబుతో చిన్నారులు ఆడుకుంటున్న సమయంలో అది పేలిపోయి చిన్నారులు

చనిపోయారని ఆ దేశ సమాచార , సాంస్కృతిక శాఖ ప్రావిన్షియల్ అధిపతి హమీదుల్లా నిసార్ తెలిపారు. ఆదివారం జరిగిన పేలుడు ధాటికి 5 నుంచి 10 ఏళ్ల వయసున్న ఐదుగురు బాలురు, నలుగురు బాలికలు మృతి చెందారని తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లో మందుపాతరలు , వదిలేసిన పేలుడు పదార్థాల వల్ల మహిళలు, పిల్లలతో సహా పదివేల మంది మరణించడమో, గాయపడ్డమో జరిగిందని కాబూల్‌లోని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. ఆఫ్ఘన్ పౌరులను రక్షించడానికి మరింత కృషి అవసరమని ఆ సంస్థ తెలిపింది.

- ఎన్ ఎస్ డి

## ISRAEL- SYRIA- AIR STIKE

సిరియాలో, జరిగిన వరుస వైమానిక దాడుల్లో నిన్న ఇరాన్ రాయబార కార్యాలయం కాన్సులర్ భవనం నేలమట్టం అయింది. ఈ దాడికి ఇజ్రాయెల్ దే బాధ్యత అని సిరియా అధికారులు , ప్రభుత్వ మీడియా ఆరోపించారు. అయితే ఈ దాడిపై ఇజ్రాయెల్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. 2016 వరకు లెబనాన్ , సిరియాల్లో ఎలైట్ ఖుద్స్ ఫోర్స్ కు నాయకత్వం వహించిన సీనియర్ ఇరాన్ సైనిక సలహాదారు జనరల్ అలీ రెజా జహ్దీని వైమానిక దాడిలో చనిపోయినట్లు సిరియన్ అధికారులు తెలిపారు. ఈ వైమానిక దాడిలో జహ్దీని డిప్యూటీ జనరల్ మహ్మద్ హదీ హజ్రియాహిమితో పాటు మరో ఐదుగురు అధికారులు మరణించారని ఇరాన్ రాయబారి హోస్సేన్ అక్బరీ తెలిపారు.

- ఎన్ ఎస్ డి

## JAPAN- EARTHQUAKE

జపాన్‌లో, గత అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో ఇవాట్ ప్రిఫెక్చర్ ఉత్తర తీరంలో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇవాట్ ప్రిఫెక్చర్‌లోని ఉత్తర తీరప్రాంతం భూకంప కేంద్రంగా ఉందని జపాన్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదని

పేర్కొంది. ఈ భూకంపం వల్ల సంభవించిన నష్టం గురించి ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం అందలేదు.

- ఎన్ ఎస్ ఢి

క్రికెట్

ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా నిన్న రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ ఆరు వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్ ను ఓడించింది. ముంబై నిర్దేశించిన 126 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన రాజస్థాన్ 15.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. రాజస్థాన్ తరఫున రియాన్ పరాగ్ 39 బంతుల్లో 54 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 125 పరుగులు మాత్రమే చేయగలిగింది.

- ఎన్ ఎస్ డి

**HOME SECY-BCAS:**

ఈనాడు ఎదురవుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాల బెడద పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా హెచ్చరించారు. కొత్త ఢిల్లీలో నిన్న ఆయన సివిల్ ఏవియేషన్ సేవల బ్యూరో 38వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ... కృత్రిమ మేధా, జిపిఎస్ జామింగ్, డ్రోన్లు, సైబర్ బెడదలు పెద్ద సమస్యగా మారాయని అన్నారు. వీటి నుంచి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.

- **NSD**

**BJP- ECI RAHUL GANDHI**

The BJP today knocked the doors of Election Commission over senior Congress leader Rahul Gandhi's match-fixing allegations on the party with regard to the Lok Sabha polls. A BJP delegation led by senior party leader and Union Minister Hardeep Singh Puri also brought to the notice of the Commission Mr. Gandhi's allegations of undermining Indian

democracy as well as remarks related to EVM issue. Talking to media after meeting with the poll body in New Delhi, Mr. Puri accused Mr. Rahul Gandhi of doing low-level politics. He said they have urged the Commission to take stringent action in this matter. Another party leader Arun Singh alleged that Congress and other opposition leaders are making such allegations sensing their defeat in the Lok Sabha polls.

Yesterday while addressing an Opposition rally at Ramlila ground in Delhi, Congress leader Rahul Gandhi had alleged that BJP cannot win the Lok Sabha polls without EVMs, match-fixing and Central agencies.

-

**PM-RAJASTHAN (for morning)**

In Rajasthan, Prime Minister Narendra Modi will today (02.04.2024, Tuesday) address an election rally in Kotputli under Jaipur rural lok sabha constituency. PM Modi will reach the meeting venue in the Molahera village at about 1.30 PM. He will address this public meeting in Kotputli in support of the party's candidate from Jaipur Rural Lok Sabha seat, Rao Rajendra Singh. This will be the prime minister's first meeting for the Lok Sabha elections in Rajasthan since the announcement of polls. Lok Sabha elections in Rajasthan will be held in two phases on April 19 and 26.

- **<><><>JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0005 HRS**

-

**PM- UTTARAKHAND ELECTION CAMPAIGN (for morning)**

Prime Minister Narendra Modi will address his first election rally in Uttarakhand for the Lok Sabha Polls-2024 today (02.04.2024, Tuesday) in Rudrapur, within the Nainital Udham Singh Nagar Lok Sabha constituency. BJP candidate and Minister of State Ajay Bhatt is contesting from this seat against Congress candidate Prakash Joshi.

It may be recalled that voting is to be held on April 19 in the first phase for all the five Lok Sabha seats of the state. A total of 83 lakh 37 thousand 914 voters of the state will decide the fate of 55 candidates contesting for five Lok Sabha seats of the state.

- **<><><>SANJEEV SUNDRIYAL/DEHRADUN/MAIL/0028 HRS**

-

**ISRAEL- SYRIA- AIR STIKE**

In Syria, a series of airstrikes demolished the consular section of Iran’s embassy in Syria today. Syrian officials and state media pinned the attack on Israel. However, the Israeli officials said that it had no comment on the latest attack. Syrian Officials also said that the air strike killed senior Iranian military adviser, General Ali Reza Zahdi, who led the elite Quds Force in Lebanon and Syria until 2016. According to local media reports, while Iran’s consular building was levelled in the attack, its main embassy building remained intact. Iranian Ambassador Hossein Akbari said as many as seven people, including Zahdi’s deputy, General Mohammad Hadi Hajriahimi, and five other officers

were killed on the air strike. He also vowed revenge for the strike at the same magnitude and harshness.

The strike on Iran’s embassy compound appears to be an escalation of Israel's targeting of Iranian military leaders and their Syrian allies, since the Iran-backed Hamas militants attacked Israel on October 7.

- **<><><>VARIOUS SOURCES/0237 HRS**

-

**RIJIJU-CHINA**

Union Minister Kiren Rijiju has strongly condemned China's illegally 'standardised' geographical names given to 30 places inside Arunachal Pradesh. In a social media post, Mr Rijiju said, China has been making all baseless claims but that's not going to change the ground reality and the 'historical facts'. He said, Arunachal Pradesh is inalienable part of India and people of Arunachal Pradesh are supremely patriotic Indians by all standards and definitions.

**JAPAN- EARTHQUAKE**

In Japan, an earthquake of 6.1 magnitude jolted the northern coast of Iwate prefecture tonight. The earthquake occurred at 00.59 AM, IST. Japan's Meteorological Centre said that the epicentre of the earthquake is the northern coastal part of Iwate Prefecture. No Tzunami warnings have been issued, it added. As of now, there have been no reports of damages.

-

**AFGHAN- MINE BLAST**

In Afghanistan, at least nine children were killed after an unexploded mine left over from the time of Russian invasion went off yesterday. Provincial Head of the Information And Culture Department, Hamidullah Nisar said that the explosion killed a group of children who were playing with it in the Geru district of Ghazni province. He said the explosion on Sunday killed five boys and four girls who were 5 to 10 years old.

The United Nations in Kabul today said that tens and thousands of civilians, including women and children, have been killed or injured in Afghanistan by landmines and explosive remnants of war. It said "more work" is needed to protect Afghans.

Afghanistan, plagued by decades of conflicts and war, remains highly dangerous for children who collect scrap metal to sell to support their families. Many are killed or maimed when they come across unexploded ordinance.

- **<><><>VARIOUS SOURCES/0426 HRS**

-

**NT. IPL- RESULT**

In IPL cricket, Rajasthan Royals defeated Mumbai Indians by six wickets at the

Wankhede Stadium in Mumbai tonight. Rajasthan successfully chased down the target of 126, reaching 127 for four in just 15.3 overs. For Rajasthan, Riyan Parag scored an unbeaten 54 runs from 39 balls.
Earlier put in to bat first, Mumbai managed to score a paltry 125 runs for the loss of nine wickets in the stipulated 20 overs. For Mumbai, Skipper Hardik Pandya scored 34 off 21, while Tilak Varma scored 32 off 29. Trent Boult and Yuzvendra Chahal picked three wickets each for the Royals. Boult has been adjudged as the Player of the Match. Currently, Rajasthan leads the points table, with three wins in as many matches, while Mumbai is at the bottom of the table, losing all three of their encounters.
Tomorrow, Royal Challengers Bengaluru will face Lucknow Super Giants at the M. Chinnaswamy Stadium in Bengaluru. The match will start at 7.30 PM, IST.

- **<><><>VARIOUS SOURCES/2325 HRS**

-

**PM-MUMBAI:** Prime Minister Narendra Modi today said India needs to become economically self-reliant in the next 10 years so that nation is not impacted much by global factors. Speaking at the commemoration ceremony of the 90 years of the Reserve Bank of India (RBI) in Mumbai, the Prime Minister said the transformation of Indian banking sector is a case study. He said banking sector has become profitable and credit growth has been increasing due to the steps taken by his government and the RBI in the last decade. He said gross Non-Performing Assets (NPAs) of public sector banks, which was around 11.25 per cent in 2018, dropped to less than 3 per cent by September last year. Prime Minister said the RBI has played a significant role in all these accomplishments. The Reserve Bank of India (RBI) commenced its operations on 1st of April in 1935.

- ---NSD/11

-

**SC–GYANVAPI:** The Supreme Court today refused to stay Varanasi court order of 31st of January by which Hindu parties were allowed to hold puja in the southern cellar of the Gyanvapi Mosque. A bench of Chief Justice of India (CJI) DY Chandrachud with Justices JB Pardiwala and Manoj Misra, however, ordered the parties to maintain status quo at Gyanvapi premises to enable both the communities to offer religious prayers. The status quo "shall not be disturbed by either of the parties without obtaining the previous sanction and leave of this Court", the Top Court said in the order. The Court said that Hindus will enter from south and pray in cellar and Muslims will pray in northern side as they enter from there. This arrangement will continue till the case is finally decided.---NSD/10

-